ది. 19.11.2024

పోలీస్ కమిషనర్ కార్యాలయం  ఖమ్మం ...

యాంటీ ర్యాగింగ్ పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీస్ కమిషనర్

ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.

యాంటీ ర్యాగింగ్ చట్టంపై ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థులకు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి శ్రీ చంద్రశేఖర్ గారితో కలసి మంగళవారం అవగాహన కల్పించారు. మెడికల్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన ఈ సెమినార్ కార్యక్రమానికి హజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని స్పష్టం చేశారు. ర్యాగింగ్ కు పాల్పడితే చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా ర్యాగింగ్ లు చేసిన ఎలాంటి ఇబ్బందులు పెట్టిన వెంటనే ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు.

చట్టాన్ని తెలుసుకొని మసులు కోవడం మూలంగా భవిష్యత్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆనందంగా ఉండవచ్చన్నారు.

విద్యార్థులు విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు.

తోటి విద్యార్థినుల పట్ల

సోదరభావంతో కలిసిమెలిసి విద్యనుఅభ్యసించాలని,అత్యుత్సాహానికిపోయి జైలుపాలై జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు.

చట్ట ప్రకారం ర్యాగింగ్ శిక్షార్హమని అన్నారు. సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి పాల్గొన్నారు.

పి ఆర్ వో



AL SERVICES AUTHORITY
KHAMMAM.
H : 08742 - 222766
Seniors
Stop
RAGGING
! Freshe
Zero toleran
RAGGIN
SAY
TO RAGGIN
GGING !!!
ustom
now a cognisable ofe